GROUP - B

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

(16వ శాసనసభ రెండవ సమావేశము)

2024వ సం॥ నవంబర్, 22వ తేది, శుక్రవారము

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**(SECOND SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)**

## List of Questions for Oral Answers

**Friday, the 22nd November, 2024**

71

### నిరుద్యోగ భృతి

*397-Q- సర్వశ్రీ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, ఆకెపాటి అమర్‌నాథ్ రెడ్డి, మత్స్యరస విశ్వేశ్వర రాజు, తాటిపర్తి చంద్రశేఖర్ :- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నిరుద్యోగ యువతకు సహాయం చేసేందుకు రాష్ట్రంలో ఏవైనా పథకాలు అమలు చేస్తున్నారా ;

(ఆ) రాష్ట్రంలోని నిరుద్యోగుల వివరాలు ఏమి ;

(ఇ) వారికి ఇస్తున్న మొత్తం ఎంత ; ఇవ్వనిచో, దానికి గల కారణములు ఏమి ;

(ఈ) వారికి ఆర్థిక సహాయం ఎప్పుడు అందిస్తారు ?

71.

### UNEMPLOYMENT ALLOWANCE

*397-Q- Sarvasri Buchepalli Siva Prasad Reddy, Akepati Amarnath Reddy, Matsyarasa Visweswara Raju, Tatiparthi Chandra Sekhar:- will the MINISTER FOR TRANSPORT be pleased to state :

(a) whether any schemes are being implemented to support the unemployed youth in the State ;

(b) the details of unemployed in the State ;

(c) the quantum of amount being provided to them ; if not, the reasons therefor ;

(d) at what time the financial assistance will be provided to them ?

72

### రాష్ట్రంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్

*191-Q- సర్వశ్రీ అయితాబత్తుల ఆనందరావు, శ్రీరాం రాజగోపాల్, ప్రత్తిపాటి పుల్లారావు, కె. మురళీ మోహన్, శ్రీమతి పల్లె సింధూర రెడ్డి :- ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్) దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద చేపట్టాల్సిన పనులు రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతిగా ఉండడం వల్ల కొన్ని ప్రాంతాలలో కనీస పనిదినాలు లభించని విషయం వాస్తవమేనా ;

72.

### MGNREGS IN THE STATE

*191-Q- Sarvasri Aithabathula Anandarao, Sreeram Rajagopal, Prathipati Pulla Rao, K. Murali Mohan, Smt. Palle Sindhura Reddy, :- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ) be pleased to state :

(a) whether it is a fact that there were no minimum Man-days in certain areas of the State under MGNREGS, due to prevalence of uniformity in the Table of Works ;

(ఆ) స్థానిక అవసరాల ప్రాతిపదికన పనులు నిర్ణయించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

(ఇ) రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఉపాధిహామీ కూలీలందరికీ పని లభింపజేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమి ?

73.

### తి.తి.దే.లో పూచీ ధరావతు వాపసు

*458-Q- డా. వాల్మీకి పార్థసారధి :- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) గది పొందిన వ్యక్తి ఖాళీ చేయు సమయంలో రానిచో, పూచీ ధరావతును తి.తి.దే తిరిగి చెల్లించడం లేదన్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఆ నిబంధనను ఎప్పటి నుండి అమలు చేస్తున్నారు, దీనికి తి.తి.దే పాలక మండలి ఆమోదం ఉందా ;

(ఇ) తమ పొరపాటు ఏమీలేకున్నా, పూచీ ధరావతు ఉన్నప్పటికీ, జరిమాన రీతిలో ఒక రోజు అద్దె భక్తుల నుండి వసూలు చేస్తున్న విధానాన్ని నిలిపివేయాలనే ప్రతిపాదన ఏదైన ప్రభుత్వం వద్ద ఉన్నదా ?

74.

### పర్యాటక గమ్యస్థానాలుగా వల్లభ, కత్వా, విప్పర్ల చెరువులు

*368-Q- శ్రీ చదలవాడ అరవింద బాబు :- పర్యాటక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నరసరావుపేటలోని వల్లభ చెరువు, కత్వా చెరువు మరియు విప్పర్ల గ్రామంలోని విప్పర్ల చెరువును అభివృద్ధి చేసి, పర్యాటక గమ్యస్థానాలుగా మార్చుటకు తీసుకుంటున్న చర్యలు ఏమి ;

(ఆ) ఆ వివరములు ఏమి ?

(b) whether there is any proposal with the Government to prescribe works, basing on the local requirement ; and

(c) the steps being taken to ensure proper work to all the workers in all the regions of the State ?

73.

### REFUND OF CAUTION DEPOSIT IN TTD

*458-Q- Dr. Valmiki Partha Sarathi :- will the MINISTER FOR ENDOWMENTS be pleased to state :

(a) whether it is a fact that the Caution Deposit (CD) is not being returned by the TTD to the room allottee, on vacation, when he did not turn up ;

(b) if so, from which time this Rule is being implemented, whether the said Rule is approved by the TTD Board ;

(c) whether there is any proposal with the Government to stop the system of collecting one day rent as Caution Deposit (CD) which is being collected as penalty from devotees though no mistake had been committed by them ?

74.

### VALLABHA, KATHWA AND VIPPARLA TANKS AS TOURIST DESTINATION CENTERS

*368-Q- Sri Chadalavada Aravinda Babu :- will the MINISTER FOR TOURISM be pleased to state :

(a) the steps being taken to develop Vallabha Tank and Kathwa Tank in Narasaraopet Town and Vipparla Tank in Vipparla Village and make them as Tourist Destination Centers ; and

(b) the details thereof ?

75.

## గ్రామీణ విద్యుత్తు సహకార సంఘాలు

*444-Q- సర్వశ్రీ కొణతాల రామకృష్ణ, ముప్పిడి వెంకటేశ్వరరావు, గద్దె రామమోహన్, కళావెంకటరావు కిమిడి :- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో కార్యకలాపాలు జరుపుతున్న గ్రామీణ విద్యుత్తు సహకార సంఘాల (రెస్కోలు) వివరాలు ఏమి ;

(ఆ) అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంఘాల (రెస్కో) వ్యాపార వ్యవహారాలను ఎపిఈపిడిసిఎల్‌కు అప్పగించారా ;

(ఇ) అయినచో, వ్యాపార వ్యవహారాలను అనకాపల్లి రెస్కో నుంచి పునఃప్రారంభించు ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా ;

(ఈ) రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి రెస్కోకు గత అయిదు సంవత్సరాలలో వచ్చిన ఆదాయం, లాభాల వివరాలతో పాటు కార్యకలాపాలు జరుపుతున్న రెస్కోలు ఆర్జిస్తున్న లాభాల వివరాలు ఏమి ?

76.

## శ్రీకాకుళం పిజి పేటలో తీరప్రాంతం కోత

*413-Q- సర్వశ్రీ గొండు శంకర్ రావు, వేగుళ్ళ జోగేశ్వరరావు, ముప్పిడి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల ఆనందరావు :- ఉప ముఖ్య మంత్రి (పంచాయతీరాజ్) దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) తీర ప్రాంతం కోత కారణంగా వంశధార, నాగావళి నదీ సంగమం సమీపంలోని కళింగపట్నం, పిజి పేట సముద్ర తీరప్రాంతం కొట్టుకుపోయిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, తీరప్రాంత కోతను నివారించుటకు ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏమి ?

75

## RURAL ELECTRIC CO OPERATIVE SOCIETIES

*444-Q- Sarvasri Konathala Rama Krishna, Muppidi Venkateswara Rao, Gadde Rama Mohan, Kalavenkata Rao Kimidi :- will the MINISTER FOR AGRICULTURE be pleased to state :

(a) the details of Rural Electric Co operative Societies (RESCOs) functioning in the State ;

(b) whether the business operations of Anakapalli Rural Electric Co operative Societies (RESCO) were handed over to APEPDCL ;

(c) if so, the Government has any plans to resume the business operations back to Anakapalli RESCO ; and

(d) the details of profit that the Functional RESCOs in the state are earning together with tha particulars of profits & revenue generated by each functional RESCOs for the past 5 years ?

76.

## COASTAL EROSION AT P.G. PETA, SRIKAKULAM

*413-Q- Sarvasri Gondu Sankara Rao, Vegulla Jogeswara Rao, Muppidi Venkateswara Rao, Aithabathula Ananda Rao :- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ) be pleased to state :

(a) whether it is a fact that beaches at Kalingapatnam and P.G. Peta, near Vamsadhara and Nagavali Rivers confluence have been washed away due to coastal erosion ; and

(b) if so, the steps to be taken to prevent coastal erosion ?

77.

## ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం

*404-Q- డా. దాసరి సుధ, సర్వశ్రీ తాటిపర్తి చంద్ర శేఖర్, బి. విరుపాక్షి :- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) దీని కోసం ప్రభుత్వం ఏమైన నిబంధనలను రూపొందించినదా ;

(ఇ) అయినచో, ఆ వివరములు ఏమి ; ఈ సౌకర్యం ఎప్పటినుండి ప్రారంభించెదరు ?

78.

## సింహాచలం దేవస్థానం నివాస స్థలాలు

*240-Q- శ్రీ గంటా శ్రీనివాసరావు:- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సింహాచలం ఆలయానికి సంబంధించిన పంచ గ్రామాల (ఐదు గ్రామాల)లోని వేలాదిమంది నివాస స్థలాల సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి;

(ఇ) సదరు సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

79.

## విజయనగరం జిల్లాలో ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలు

*205- Q - శ్రీమతి లోకం నాగ మాధవి, శ్రీమతి కోళ్ళ లలితకుమారి:- సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వెనుకబడిన జిల్లాల అభివృద్ధిని పెంపొందించుటకు విజయనగరం వంటి జిల్లాల్లో పరిశ్రమల స్థాపనకు సంబంధించిన ప్రణాళిక వివరములు ఏమి;

(ఆ) నూతన పారిశ్రామిక విధానం కాకుండా, స్టార్ట్ అప్ మరియు ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమల స్థాపనకు ఏమైనా ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు అందించారా;

77.

## FREE TRAVEL FACILITY FOR WOMEN IN RTC BUSES

*404-Q- Dr. Dasari Sudha, Sarvasri Tatiparthi Chandra Sekhar, B. Virupakshi :- will the MINISTER FOR TRANSPORT be pleased to state :

(a) whether it is a fact that the Government has taken steps to provide free travel facility to Women in RTC Buses ;

(b) whether any rules have been framed by the Government for this ; and

(c) if so, the details thereof ; and at what time this facility will be commenced ?

78.

## RESIDENTIAL PLOTS OF SIMHACHALAM DEVASTHANAM

*240-Q- Sri Ganta Srinivasa Rao :- will the MINISTER FOR ENDOWMENTS be pleased to state :

(a) whether it is a fact that the problems of residential plots of thousands of residents in Pancha gramalu (five villages) pertaining to Simhachalam temple remained unresolved even now ;

(b) if so, the details thereof ; and

(c) the steps being taken by the Government to resolve the said problem ?

79.

## MSME INDUSTRIES IN VIZIANAGARAM DISTRICT

*205-Q- Smt. Lokam Naga Madhavi, Smt. Kolla Lalitha Kumari :- will the MINISTER FOR MSME be pleased to state :

(a) the details of plans to establish Industries in Districts like Vizianagaram which boost the growth of those backward Districts ;

(b) whether any special subsidies, incentives provided for establishing Start ups and MSME Industries, apart from New Industrial Policy ;

(ఇ) స్టార్ట్ అప్‌లు, ఎమ్ఎస్ఎమ్ఈలను స్థాపించే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ మండలి (ఏపిఎస్ఈబి) వసూలు చేసిన ఛార్జీల వివరములు ఏమి ;

(ఈ) నెల్లిమర్ల నియోజకవర్గంలో ఎమ్ఎస్ఎమ్ఈల లీజు వివరములు ఏమి?

(c) the details of charges collected by the APSEB at the time of establishing Start ups and MSMEs ; and

(d) the details of leases of MSMEs in Nellimarla constituency ?

80.

## ఉద్దానంలో కిడ్నీ పరిశోధన కేంద్రం

*210-Q- శ్రీమతి గౌతు శిరీష, సర్వశ్రీ కూన రవి కుమార్, కొలికపూడి శ్రీనివాస్ :- ఆరోగ్య, వైద్య, కుటుంబ, సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉద్దానంలో నిర్మించిన కిడ్నీ పరిశోధన కేంద్రం పరిమిత సౌకర్యాల వలన రోగులకు సమర్థవంతంగా ఉపయోగపడటం లేదను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ కేంద్రంలో అందించిన సౌకర్యాల వివరములు ఏమి ;

(ఇ) సదరు పరిశోధనా కేంద్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏవి?

80.

## KIDNEY RESEARCH CENTER IN UDDANAM

*210-Q- Smt. Gouthu Sireesha, Sarvasri Koona Ravikumar, Kolikapudi Srinivasa Rao :- will the MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE be pleased to state :

(a) whether it is a fact that the Kidney Research Center constructed in Uddanam has limited facilities and has not effectively useful to the patients ;

(b) if so, the details of the facilities provided therein ; and

(c) the measures to be taken by the Government to utilize the said research center to full extent ?

అమరావతి,
తేది:20-11-2024.

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ జనరల్, రాష్ట్ర శాసనమండలి.

Amaravati,
Date : 20-11-2024.

PRASANNA KUMAR SURYADEVARA,
Secretary General to State Legislature.

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati